# విశ్వ హిందు పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘటన మంత్రి శ్రీనివాసరెడ్డి

**డోన్ రూరల్, ఆగస్టు 18, (ఆంధ్రప్రభ) :** సోమవారం ఉదయం 11గంటలకు ద్రోణాచలం పాతపేటలో ఉన్న శ్రీరాముల వారి దేవాలయం నందు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. మొదటగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర దక్షిణాంధ ప్రాంత సంఘటన మంత్రి శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. బజరంగ్ దళ్ ప్రముఖ్ సభ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విఘ్గా వచ్చేసిన ఉత్తర, దక్షిణ ఆంధ్ర సంఘటనమంత్రి శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. తిమ్మారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని హిందువులందరూ ప్రతి సోమవారం సాయంత్రం సత్సంగం జరుగుతుందని అందరూ పాల్గొనాలని చెప్పారు. బుగ్గన చంద్రమనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఘనమైన హైందవ సంస్కృతి నిలుపుకోవాలంటే ప్రతి హిందూ తమ వంతుగా తమ హైందవ జాతి, దేశసంస్కృతి తెలుసుకొని ఆచరించాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర దక్షిణ ఆంధ్ర సంఘటన మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ప్రస్తుతము హిందూ సమాజము సంస్కృతి, సామాజిక ఆర్థిక, రాజకీయ విషయాలలోఐక్యత ఉండాలని, పోరాట పటిమా కలిగి ఉండాలని, ఇది ఉమ్మడి ఉమ్మడి కుటుంబం ద్వారానే సాధ్యంతెలిపిరి. నేటి హిందూ సమాజంలో ఒక వ్యక్తికి ఒక సంతానం మాత్రమే ఉందని దీని ద్వారా ఆ పిల్లవాడు మానసిక సామాజిక రుక్మతులు ఎదుర్కొంటున్నారని దీని ద్వారా ఆ పిల్లవానిలో ధర్మం పట్ల పోరాట ప్రతిమకు దూరం అవుతున్నాడని తెలిపాను. ఉమ్మడి కుటుంబం ద్వారా లాభాలు అనేక సమస్యలకు పరిష్కారాలు రక్తసంబంధం ద్వారానే జరుగును. అదే విధంగా హిందూ సమాజం పై జరుగుతున్న విదేశీ సంస్కృతిక దాడులపై అనుకున్నంత వేగంగా జాగృతం మై స్పందించడం లేదని, జాగృతం కాకపోతే హిందూ సమాజం అస్థిరతకు ... ఉనికికి ప్రమాదం ఉంది తెలిపారు. శ్రీకృష్ణుడు భగవానుడు తన జీవితంలో ఇంతకంటే ఎక్కువ ధర్మంపై దాడి జరిగినప్పుడు ఒక్కడే ఒకడు నిలబడి ధర్మరక్షణ చేసినటువంటి అనేక యుద్ధాలు చేసిన ధర్మ స్థపాకుడు. శ్రీకృష్ణ భగవానుడు గోవుల రక్షకుడిగా మహిళల రక్షకుడుగా, ధర్మ రక్షకుడుగా అధర్మం పైన యుద్ధం చేసినాడు. కావున అతని జన్మదినం రోజే విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించింది. మన సంస్కృతి పై విదేశీ దాడులను తిప్పి కొట్టాలంటే ,హిందూ సమాజం ఎక్కువగా సంఘటితమై ప్రతి ఇంటిలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కేంచెశ్రీరామ్,శివశంకర్‌రెడ్డి, కున్నూరు శ్రీనివాసులు యాదవ్, పవన్ కుమార్, బజరంగ్ దళ్ ప్రఖండ సహ ప్రముక్ జిల్లా ధర్మాచార్య ప్రముఖ శ్రీరామా రాజేష్, జిల్లా సేవా ప్రముఖ్ కిరణ్, ప్రకండ అధ్యక్షుడు రాజశేఖర్ మరియు కర్నూలు విబాగ్ సత్సంగ ప్రముఖ్ రామకృష్ణ, ఖండ కార్యవహక్ జి.శ్రీనివాసులు, వినాయక కమిటీ అధ్యక్షులు రమణ, కిరణ్, భానుప్రకాష్, బండారి రమేష్, విజయ్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలతో కూలుతున్న మట్టి మిద్దెలు



మట్టి మిద్దెలను పరిశీలిస్తున్న ఆర్ఐ రాము, అధికారులు

**పాణ్యం, ఆగస్టు 18, (ఆంధ్రప్రభ) :** మండల కేంద్రం లోని ఇందిరానగర్‌లో (చెంచు కాలనీ)ఎడతెరిపిలేని వర్షాలతో మట్టి మిద్దెలు క్రమంగా కూలిపోతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ ఐ రాము, విఆర్వోలు శంకర్, శ్రీనివాసులు, కాలనీలోని మట్టిమిద్దెలను పరిశీలించారు. కాలనీలో సుమారు 11మట్టి మిద్దెలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని అందులో నివాసం ఉంటున్న గిరిజనులను సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో,ఆశ్రమ పాఠశాలలో,ఆవాసంకోసం చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ మట్టి మిద్దెలు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఒక్కొక్క చినుకు ఇంటిలోనికి జారీ నెమ్మదిగా పైకప్పులు కూలడం ప్రారంభించాయి. అంతేకాకుండా ఇతర గ్రామాలలో కూడా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, మట్టి మిద్దెలు ఉన్న ప్రదేశానికి వెళ్లి వారి పరిస్థితిలను గమనించి రాత్రివేళలో ఇంట్లో నివాసం ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# అక్రమంగా వెలసిన బంకులను తొలగించాలి



నోటీసులు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సునీల్ రాణీ

**సి.బెళగల్, ఆగస్టు 18, (ఆంధ్రప్రభ) :** సి.బెళగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరి గోడ వెంట వెలసిన అక్రమ బంకు నిర్మాణాలను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సునీల్ రాణి సోమవారం బంకులకు నోటీసులు అంటించారు.గత నెలరోజుల క్రితం కర్నూల్ ఆర్డిఓ కిడారి సందీప్‌కుమార్ బంకులు తొలగించాలని అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన బంకుల యజమానులు స్పందించకపోవడంతో సోమవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని రాణెమ్మ ఆదేశాల మేరకు బంకులకు నోటీసులు అందజేశామని, బంకులు యజమానులు 4రోజుల్లో బంకులు తొలగించుకోవాలని , లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని తెలిపారు.



డిప్యూటీ ఎంపీడీఓకు ఫిర్యాదు చేస్తున్న ఉపసర్పంచ్ శ్వేత

## సర్పంచ్ అవినీతిపై ఉపసర్పంచ్ ఫిర్యాదు

**వెల్దుర్తి, ఆగస్టు 18, (ఆంధ్రప్రభ):** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నాయకంటి శ్వేత సోమవారం డిప్యూటీ ఎంపిడిఓ రవికిషోర్‌ని కలవడం జరిగింది. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలో జరిగే అవినీతిపై, సర్పంచ్‌పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలు జతపరచి అందజేశారు. అందులో ముఖ్యంగా గౌరవ వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేయడం, తీర్మానాల బుక్కుని ట్యాంపరింగ్ చేయడం, మే నెలలో గ్రామపంచాయతీ నిధులను తమ సొంత సొమ్ముగా భావించి 62 లక్షలకు పైగానే డ్రా చేసుకున్నట్లు తెలిపారు. మరలా 30 లక్షలకు పైగానే పంచాయతీ బోర్డు నిధులను దుర్వినియోగం చేయడంపై, ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ సర్పంచ్ పదవికి అనర్హులు, సర్పంచ్, ఈవోపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

I, Undersigned **PRABHAKAR REDDY DEEVI REDDY** (Old Name) S/o.Papi Reddy Deevi Reddy, R/o. 1-10, Sunkesula, Owk Mandalam, Sunkesula, Karnool-518196, Andhra Pradesh Changing my name from **PRABHAKAR REDDY DEEVI REDDY** (Old Name) to **PRABHAKARA REDDY DEEVI REDDY** (New Name) shall hence forth I am being called as **PRABHAKAR AREDDY DEEVI REDDY** (New Name) S/o.Papi Reddy Deevi Reddy, for all Purposes

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516628 | గడ్డం కె వలి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

APTUS
**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**
8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

**అనుబంధం-IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1. శ్రీమతి చుడి రేణుకమ్మ 2. శ్రీ చుడి సిద్ధ లింగమూర్తి మరియు 3. శ్రీ బి.సోమ్‌నాథ్ వారికి డిమాండ్ నోటీసు తేది: 22-05-2025 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు ఎల్ఎపి - నిర్మాణం కొరకు లోన్ ఖాతా నెం. AADONI0115356 లో నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.8,46,384/- (ఎనిమిది లక్షల నలభై ఆరు వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13వ రోజు ఆగస్టు, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే మొత్తం **రూ.8,74,937/- (ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) 26-07-2025 నాటికి** మరియు అపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.
హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

దిగువ ఆస్తి యావత్తు: కర్నూలు జిల్లా - కర్నూలు రెవిన్యూ డివిజన్ - కొసిగి సబ్ డివిజన్ - కౌతాలం మండలం - గోతులదొడ్డి గ్రామం & గ్రామ పంచాయతీ - డోర్ నెం. 8/11/1 - సర్వే నెం.101, 238.88 చ.గ.లు. **సరిహద్దులు: ఉత్తరం:** సి.వెంకటేష్ ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** సుబ్బయ్య ఇల్లు, **పడమర:** శ్రీనివాసులు ఇల్లు.

తేది : 13-08-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గోతులదొడ్డి — ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్

APTUS
**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**
8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

**అనుబంధం-IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1. శ్రీమతి కనుబాయి గారి షఫియా, 2. శ్రీ కనుబాయి గారి దస్తగిరి మరియు 3. శ్రీ బేల్దారి మధార్‌వలీ వారికి డిమాండ్ నోటీసు తేది: 22-05-2025 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు గృహ నిర్మాణ లోన్, లోన్ ఖాతా నెం. AALLAG0163919 కొరకు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.6,35,758/- (ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయో గించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13వ రోజు ఆగస్టు, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే మొత్తం **రూ.6,43,101/- (ఆరు లక్షల నలభై మూడు వేల ఒక వంద ఒక రూపాయి మాత్రమే) 26-07-2025 నాటికి** మరియు అపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.
హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

దిగువ ఆస్తి యావత్తు : నంద్యాల జిల్లా- నంద్యాల రెవెన్యూ డివిజన్ - కోయిలకుంట్ల సబ్ డివిజన్ - కోయిలకుంట్ల ఎస్ఆర్ఓ - నొస్సం గ్రామ పంచాయతీ పరిధి - సర్వే నెం.416/1 - వార్డు నెం. - అసెస్మెంట్ నెం.1382 - ఇంటి నెం.7-133-2, నొస్సం గ్రామం, కోయిలకుంట్ల మండలం- మొత్తం విస్తీర్ణం 124.44 చ.గ.ల భవన స్థలం. **సరిహద్దులు : ఉత్తరం :** అరవ నాగమునీంద్ర స్థలం, **దక్షిణం:** షేక్ బషీరన్ స్థలం, **తూర్పు:** గండికోట జాఫర్ మరియు బోదెమనూర్ బిబి స్థలం, **పడమర:** రోడ్డు.

తేది : 13-08-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నొస్సం — ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్

APTUS
**ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**
8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్,చెన్నై-600 010, టెలిఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు /ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **"లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

| క్ర. సం | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/ల సహరుణగ్రహీత/ల & గ్యారంటార్ల పేరు | తనఖా ఆస్తుల యొక్క వివరణ | డిమాండు నోటీసు తేది | చెల్లించవలసిన బకాయి మొత్తం(రూ.) | స్వాధీనత చేపట్టిన తేదీ & రకం |
|---|---|---|---|---|---|---|
| 1. | TADON I0043497 | 1. శ్రీ గుంటయ్యగారి క్రిష్ణ 2. శ్రీమతి గుంటయ్యగారి ఈశ్వరమ్మ మరియు 3. శ్రీ వందగల్లు శీను | దిగువ ఆస్తి యావత్తూ : కర్నూలు జిల్లా - కర్నూలు రెవిన్యూ డివిజన్ - కొసిగి సబ్ డివిజన్ - కొసిగి ఎస్ఆర్ఓ - కొసిగి మండల పరిధిలో ఆర్లబండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఫీల్డ్స్ లిమిట్స్, సర్వే నెం. 86/ఎ4, ఇం.నెం. 3/4 యొక్క మొత్తం 104.83 చ.గ.ల విస్తీర్ణం. సరిహద్దులు భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి అనుబంధముగా ఉన్న అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** వందగల్లు గోవిందు గుడిసె, **తూర్పు:** బి.శివన్న ఇల్లు, **పడమర:** రోడ్డు. | 22-05-2025 | **రూ.8,95,989/-** (ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) 26.07.2025 నాటికి | 13-08-2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| 2. | TADON I0048992 | 1. శ్రీ శివకుమార్ స్వామి 2. శ్రీమతి శంకరమ్మ మరియు 3. శ్రీ తలారి సుంకప్ప | దిగువ ఆస్తి యావత్తూ : కర్నూలు జిల్లా - కర్నూలు రెవిన్యూ డివిజన్ - ఆదోని సబ్ డివిజన్ - ఆదోని ఎస్ఆర్ఓ - ఆదోని మండల పరిధిలో హవ్వనూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఫీల్డ్స్ లిమిట్స్, సర్వే నెం. 69, ఇం.నెం. 3-14 యొక్క మొత్తం 120 చ.గ.ల విస్తీర్ణం. సరిహద్దులు భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి అనుబంధముగా ఉన్న అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** కొండ, **తూర్పు:** ఓని రస్తా, **పడమర:** రంగారెడ్డి ఇల్లు. | 22-05-2025 | **రూ.8,21,139/-** (ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల ఒక వంద ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) 26.07.2025 నాటికి | 14-08-2025 లాంఛనప్రాయ స్వాధీనత |

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఆర్లబండ & హవ్వనూరు — ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్